మందులేని మనోవ్యాధితో :

# కుక్క ముట్టిన అన్నం

* పొత్తపి సుధేష్ణ *

అతడు కనుచూపుమేర దాటిపోయాడు. అతని సెలవుపుచ్చుకొని తనగదివైపు నడచివస్తున్నంతసేపు అతడు పోతున్న మార్గంవైపు మాటిమాటికి చూచింది. అతడు వంచిన తలెత్తక, ముందుకు మెల్లగ సాగిపోతున్నాడు.

గబగబ గది ప్రవేశించింది. అంతవరకు హద్దుమీరని అశ్రుతరంగాలు గభాలు, గభాలు మంటూ నేత్రకవాటములద్వారా పొంగిపొరలి ఆమె ఉన్నతవక్షాన్ని తడపినాయి. అన్నిరోజులు లేని విలాప మీనాడెట్లువచ్చింది? అతడు తన సమీపమున ఉన్నన్నాళ్ళు, దిగమింగి, విచారాన్ని నిమీలితనేత్రాలలో భావములమూలమున సూచించింది. ఒక కంకణాన్నికూడ జార్చలేదు. ఏడ్చి ఏడ్చి, ఒళ్లు అలసిపోవడం, కళ్లు పొక్కిపోవడం మినహా లాభంలేదని ఆమె గ్రహింపలేకపోయింది. ఒక్కొక్క సమయంలో మనుజుని కృత్యాలకు హేతువంటూ ఒకటుండదు. అతని ప్రవర్తన చోద్యంగా ఉంటుంది. అతని తెలివితేటలకు కారు చీకట్లు క్రమ్ముతాయి. ఆత్మబలము, శక్తి, తేజస్సులను విస్మరించి మూర్ఖునిలా ప్రవర్తిస్తాడు. కారణం?

గదిలో కన్నీటిని ఉచితంగా ఒలకబోస్తున్న ఆమెస్థితి ఇదేరీతిగ వున్నది. ఏదో ఐదు నిమిషాలో, పది నిమిషాలో ఏడ్చి ఓదార్పుచెందలేకపోయింది. మాటిమాటికి అతనిగురించిన ఆలోచనలు—నాలుగేళ్ళనాటి తమప్రేమబాంధవ్యము, ఆనాడు మరల అతని ఆగమనము—ఈలోపుగ తన జీవితంలో గలిగిన మార్పు (అతడు కాదని నిరసిస్తే, వేరొక యువకుని వివాహము చేసుకుంటానన్న మాటిచ్చింది!) ఇవన్ని ఆమె మనస్సును కలతపెట్టాయి. మంచంపైన నిద్రపోవాలని తలచింది—(నిద్ర దారుణాతిదారుణబాధను-మనోశారీరక సంబంధమైనది—మరిపిస్తుందంటారు.) కళ్ళుమూస్తే అతని మందస్మితోదారవక్త్రమే గోచరించేది. హాస్టలంతా చీకటికొట్టువలెను, నిర్మానుష్యమై 'నా' అనువారు లేనట్టుగను ఆమె కనుపించింది. ఇతంవరకు ప్రేమోన్మాదులవిషయం గ్రంథాలలో చదివిందేగాని, అటువంటి వ్యక్తులుంటారని స్వానుభవం కలిగేదాక నమ్మలేకపోయింది. ప్రేమ బంధాలలో తగుల్కొన్న మనుజునికి, సంతోషము, శాంతి లేవంటారు. ఏ మహాయోగులో మినహా అందరు నేడో రేపో ఆ పీఠమున బలికావలసినవారే. అంటే అంతరాత్మ మహాశక్తివలె ఉగ్రరూపందాల్చి భక్షుని రక్షించిననేతప్ప వధ్యపశువునకు శరణ్యములేదు. ఒక సమయం రక్షింపబడినను, మరల ఆ వ్యక్తి తెలిసి ఆ గోతిలోనే పడ్తాడు. ఇతరుల బోధనలు కటువుగ వుంటాయి; ఆత్మీయులందరు బద్ధవైరులౌతారు.

పిచ్చి ఆలోచనలలో మధ్యాహ్నము ఒంటిగంటైంది. కంచంముందు కూర్చుంటే అతడు జ్ఞాపకానికివస్తే, తినకుండా లేచిపోయిందామె.

అతడు నాలుగేండ్ల తరువాత, చూడవస్తాడని మొదట చాల ఆనందించింది. వారంరోజులు అతనికి సంబంధించిన కమ్మని భావాలతో గడపింది. అతడు రానూవచ్చాడు, పోనూపోయాడు. అతనిది నాలుగునాళ్ళ నాటకమైనది. అతని ఆగమనముతో ఆమె జీవితములో అసంగతమైన మార్పు గలిగింది. అది పైకి గోచరింపదు. కొందరు ఆనంద డోలికలలో ఊగుతున్నట్టు కనిపిస్తారు; కాని హృదయంలో భీకరసముద్రాన్ని మోస్తుంటారు. ఈలాంటిదే హేమ. చూచినవాళ్ళంతా, చాల అదృష్టవంతురాలని సంతోషిస్తారు. అసూయపడతారు. ఆ మాటలువింటే హేమ చిరునవ్వు నవ్వి ఊరుకొనేది.

... ... ...

హేమ ఒక పంతులమ్మ. ఆమెకు కాలేజిలో చదివేటప్పుడు ఉపాధ్యాయవృత్తంటే కంటకము (ఒకొకప్పుడు మనం వికటించే వృత్తులే జీవనోపాధులౌతాయి! మనము అభిలషించే వస్తువు మనకు లభింపదు. ఇది సృష్టిమర్మము). స్నేహితులకందరికి ఆమెచర్య ఆశ్చర్యం గొల్పుతుంది. ఎంత సంతోషంగా అగుపించడానికి ప్రయత్నించినా, హేమ నయనాలలో అర్థంగాని విషాద

# ఆనందవాణి

పోస్టుబాక్సు నెం. 1583

12, తంబుచెట్టి వీధి, మదరాసు-1

★

[ప్రచురణ: ప్రతి ఆదివారం]

సాలుచందా .... రు. 14/-

అర్ధసంవత్సర చందా రు. 7-8-0

(తపాలు వ్యయంతో సహా)

★

★ అరసంవత్సరముకంటె తక్కువ కాలానికి చందా అంగీకరింపబడదు.

★ 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం.

## చందాదారులు

మాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు వారి చందాదారు నంబరు తప్పక తెలుపవలెను. లేకుంటే జవాబు ఆలస్యమవుతుంది. మనియార్డరు "మేనేజరు, ఆనందవాణి ఆఫీసు, 12 తంబుశెట్టివీధి, జి.టి. మద్రాసు" అని వ్రాయవలెను. వ్యక్తులపేర పంపవద్దు.

—మేనేజరు.


రేఖ గోచరించేది. స్నేహితులందరు ఆమె బాహ్యానందాన్ని, ఆమె అందచందాలను ఆనందించేవారే కాని, ఎవరు ఆమె నేత్రాలలోని విషాదాన్ని ప్రశ్నింపలేదు. హేమ తెలుపనులేదు.

అతడు వెళ్ళిపోయిననాటినుండి నిద్రాహారాలు హేమకు దూరమైనాయి. 'ప్రపంచము ఒక మిథ్య; జీవిత మొక ప్రమాదము' అను సిద్ధాంతాలు ఆమె మనసులో నాటుకొన్నాయి. 'దేవుడులేడు' అను సూత్రాన్ని నిరూపించాలని శ్రద్ధగా ప్రయాసపడుచున్నది. అందు నిమిత్తమై వేదాలు, స్మృతులు, వివిధమతగ్రంథాలను తిరుగవేసింది. ఎవరు ఆమె సిద్ధాంతాన్ని ఒప్పుకొనలేదు తనలాంటి నాస్తికుడు అగపించలేదామెకు. ఎందరితోనో వాదించింది కానీ అందరు లేని దేవుణ్ణి వున్నాడన్నవాళ్ళే.

కాలము కారణము మనుజునకొరకు ఆగవు. అతడు ఊరికిపోయి అప్పుడే మూడునెలలు కావస్తున్నది. హేమ ముఖములోని దరహాస చంద్రిక తెల్లవారుచుండెను. దీనిని గమనించినవారే లేరు, వేసవికాలపు సెలవులకు హేమ పాఠశాల మూయు దినాలు సమీపించినవి. పరీక్షలు జరుగుచున్నాయి. ప్రధానోపాధ్యాయిని సాంప్రదాయాన్ననుసరించి, హేమను మరుసటి సంవత్సరము ఏ బడికెళ్లెదరని ప్రశ్నించింది. దానికి హేమ జవాబు చిరునవ్వే. దీనినే అర్ధంలేని నవ్వంటారు.

... ... ...

బడికి బయలుదేరు వేళయింది. ఎండ మాడ్చేస్తున్నది. పిట్టగాని, ఆకుగాని మెదలలేదు. ఎండ తీక్ష్ణత మిరుమిట్లు గొల్పుచున్నది, "హేమా, హేమా, రోజూ ఆలశ్యమేనా! ఈ రోజు ఆఖరు పరీక్ష. మనము త్వరగానే వెళ్ళాలి సుమా!" అంటూ దువ్విన కొప్పును, చీరకుచ్చెళ్ళను సరుదుకుంటూ, పుస్తకాలున్న ఎడమచేతితో హేమ గదితలుపు మెల్లగా నెట్టింది. లోపల గడియ వేయబడక పోవడమువలన వాకిలి తెరుచుకున్నది.

"తొమ్మిది గంటలైనా, ఏనాడులేని నిద్ర ఈనాడేమిటమ్మా" అంటూ పద్మ, హేమ ముఖాన్ని స్పృశించింది. మామూలు నిద్రయితే గద పలకడానికి! హేమ మేలుకువలేని గాఢనిద్రలో నున్నది. ఈ ప్రపంచబంధాలనుంచి విముక్తి గాంచింది.



ఈ బొమ్మను చూడ్డంతోటే ఇది ఆసుపత్రిలోని ఒక దృశ్యమనుకుంటారు. కాని నిజానికి ఇది ఒక పాఠశాలలోని దృశ్యం. ఇంగ్లండులోని ఈస్టువుడ్ పాఠశాలలో గృహకార్యనిర్వహణలో వివిధశాఖలనుగూర్చి తెలిపే ప్రాక్టికల్ బోధకు ఒక మచ్చుతునక.

---

ఒక్క నిమిషం పద్మ నిశ్చేష్టురాలైంది. ముఖం వెలవెలబోయింది. నిలుచున్న స్థలంలోనే గజగజ వణికిపోయింది. వెలుపలికిపోయి ఎవరినైన పిలవడానికిగాని, అచ్చటనుంచే కేకవేయడానికిగాని శక్తి, ధైర్యము లేకపోయినాయి. తన ముందున్న దృశ్యం కలయగునా అని ఆలోచించింది. కొంత తెప్పరిల్లినతరువాత, హేమ మంచంలో ఆమె ప్రక్కనే రెండు కవర్లు అగుపించాయి. వణికే హస్తాలతో తలుపు దగ్గరగ చేర్చి, మొదటి ఉత్తరాన్ని విప్పింది.

"మీ యెడల నేను అన్యాయంగా ప్రవర్తించానని ఆలోచిస్తున్నారా? మాధవా! స్త్రీ అబల కాబట్టి స్వరక్షణార్థమై వివాహం అవసరమని, పురుషుని శరణ్యము తప్పదని మీరు తెలిపిన విషయాలే... నా ప్రేమ కలికాన్ని మీరు స్వేచ్ఛగా జారవిడచిన పిదప, మరొక వ్యక్తి అందుకున్నాడు. అంతమాత్రాన నేను అతనికి నా జీవితాన్ని అర్పించానని భావమా? మాధవా!... నాలుగు సంవత్సరాలు గతించిన తరువాత, తలవని తలంపుగ మనము ఈ ఊర్లో కలిసికోవడము తటస్థించింది... మీరే చెప్పారుగప్పుడు. క్రొత్తలో వస్తున్న అర్థం చేసుకోలేకపోతిరని, ఇప్పుడు సవ్యంగా అర్థమయింది గనుక. మాధవా! అరికోవనుండి ఆశా ప్రేమజ్యోతులను వెలిగించాలని ప్రార్థిస్తున్నాను. ద్రోహుల మన్నించడము ఉదారహృదయుల లక్షణము. మాధవా! మీరు లేని జీవితఫలము నిస్సారము.

—"హేమ"

ఈ ఉత్తరాన్ని చదవడము పూర్తికాగానే మరొక ఉత్తరంలో ఏమున్నది పద్మ ఊహించింది. ఏమిటో ఆలోచించింది. రెండవ ఉత్తరాన్ని కూడ విప్పింది. అందలి అక్షరాలు తెల్లటి కాగితముపై నల్లపూసలవలె మెరుస్తున్నాయి.

"హేమా! ముక్కు ముట్టిన అన్నాన్ని (వాసన చూచిదని సందేహము ఏమాత్రము గలిగినా) ప్రాజ్ఞులెవరు, తిరిగి పరిగ్రహింపరు."

"మాధవుడు"

పద్మకు హేమ జీవితగాథ అర్థమైంది. హేమ నేత్రాలలోని విషాదరేఖకు కారణము స్ఫురించింది.

మనోవ్యాధికి మందులేదు— హేమ అట్టి వ్యాధిని భరించలేక ఆత్మహత్య చేసుకొనినదని, ఆమె ఆత్మశాంతికోసము, పాఠశాల ఆ రోజు పనిచేయలేదు. సత్యము పద్మహృదయములోనే ఇమిడిపోయినది.